క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వట్టే జానయ్య

సూర్యాపేట అర్బన్ : వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంజలీ స్కూల్ ఎదురుగా నిర్మల హాస్పిటల్ సమీపంలో సట్టు లక్ష్మి జ్ఞాపకార్థం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తలమల్ల హుసేన్, మట్టపల్లి సైదులు, వీరయ్య, మహేశ్వరి, చరణ్, మహేష్, జీవన్‌ప్రసాద్, హరిప్రసాద్, దయారత్నం, దేవయ్య పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ



అల్పాహారం పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అల్పాహారాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ పట్టణ అధ్యక్షుడు వెంపటి రవితేజ మాట్లాడారు. కార్యక్రమంలో గుమ్మడవెల్లి శ్యాంసుందర్, యమా సంతోష్, వెంపటి శబరీనాథ్, రాము,రమేష్ పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా జనతారెడ్డి నియామకం



నియామకపత్రం అందిస్తున్న చెవిటి వెంకన్న

నూతనకల్ : మండలంలోని పెదనెమిల గ్రామానికి చెందిన యాస జనతారెడ్డి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేటటౌన్ : పట్టణంలో రాంగ్‌రూట్ ట్రాఫిక్ నిబంధనలపై బుధవారం వాహనదారులకు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ జరుగుతున్నందున రాంగ్ రూట్ ప్రయాణాలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో వాహనదారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యం బలపడుతుంది

తుంగతుర్తి : జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యం బలపడుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో ఒకే దేశం ఒకే ఎన్నికలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జమిలి ఎన్నికలు నిర్వహించడంతో ఎన్నికల ఖర్చు తగ్గుతుందని, దీంతో దేశ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కోఆర్డినేటర్ సత్యనారాయణ, బండరామారం మాజీ సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య, కత్తుల నరేష్, పూసపల్లి శ్రీనివాస్, బొంకురి నవీన్, లింగస్వామి రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తుంగతుర్తి : ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలోని రేషన్ దుకాణం ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాంబాబు, అజయ్, కటకం వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు, రాములు, నరేష్, అబ్దుల్, జలేందర్, లింగమల్లు, రంజిత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం

- ముమ్మరంగా కొనసాగుతున్న వరికోతలు
- కేంద్రాలు లేక ధాన్యం దళారులకు విక్రయిస్తున్న రైతులు
- త్వరగా కొనుగోళ్లు చేయాలని రైతుల వేడుకోలు



అనాజీపురంలో రైతులు ఆరబెట్టిన ధాన్యం

పెన్‌పహాడ్ : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకునేందుకు రైతులకు ప్రతి ఏటా సమస్యలు తప్పడం లేదు. మండలంలో యాసంగి వరికోతలు ముమ్మరంగా సాగుతుండడంతో ఇప్పటికీ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేస్తున్నారు. ఈ కారణంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పలువురు రైతులు ధాన్యాన్ని కల్లాల ఎదుట, రోడ్లపై ఆరబెడుతుండగా కొందరు మార్కెట్‌లకు తరలించి విక్రయిస్తుండగా మరికొందరు దళారులకు విక్రయిస్తున్నారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడిసిపోతుందని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పంటను సకాలంలో కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

మండల వ్యాప్తంగా ముమ్మరంగా వరికోతలు ప్రారంభం..

మండలంలోని అనంతారం, అనాజీపురం, పెన్‌పహాడ్, సింగారెడ్డిపాలెం, భక్తాళాపురం, చీదెళ్ల, గాజులమల్కాపురం, దూపహాడ్, లింగాల తదితర గ్రామాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయినా ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మేఘావృతం కావడంతో అకాల వర్షాలు వస్తే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షం వస్తే నష్టమే



మా గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం స్థలంలో ఆరు ఎకరాల్లో సాగు చేసిన వరిధాన్యాన్ని తీసుకువచ్చి ఆరబెట్టాను. ఈ సారి ఇప్పటి వరకు కేంద్రం ఏర్పాటు చేయలేదు. ధాన్యం కోసం రాత్రింబవళ్లు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. అకాల వర్షం వస్తే నష్టం తప్పదు. అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.

– చాంద్‌పాషా, రైతు, అనాజీపురం

త్వరలో కేంద్రాలు ఏర్పాటు చేస్తాం



మండలంలో అవసరం ఉన్న చోట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. త్వరలో అనువైన స్థలాలలో కేంద్రాలు ఏర్పాటు కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– లాలు, తహసీల్దార్

డీఎస్పీని సస్పెండ్ చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న మిర్యాల గ్రామస్తులు

నూతనకల్ : మండలంలోని మిర్యాల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు మెంచు చక్రయ్యగౌడ్ హత్యకు పరోక్షంగా సహకరించిన సూర్యాపేట డీఎస్పీ రవికుమార్‌ను సస్పెండ్ చేయాలని మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై బుధవారం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చక్రయ్య హత్య కేసులోని నిందితులతో హత్యకు ముందే ఆర్థిక లావాదేవీలను నిర్వహించి హత్యను పేరేపించాడని వారు ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి డీఎస్పీ రవికుమార్‌ను బాధ్యతల నుంచి తప్పించాలని కోరారు. ధర్నా విషయం తెలుసుకున్న ఇన్‌చార్జ్ సీఐ రాఘవేందర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి ఎస్పీ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో పాటు గ్రామానికి ఎస్పీ వచ్చి బాధితులతో మాట్లాడే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల వినూత్న నిరసన



మట్టితింటూ నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

చివ్వెంల : రాష్ట్ర మంత్రివర్గంలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని గుంపుల గ్రామంలో దివ్యాంగులు మట్టితింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో పాటు, దివ్యాంగుల సంక్షేమానికి రూ.3వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొల్లూరి ఈద్దయ్య బాబు, శేఖర్, సుధీర్, మధు, నరేందర్, చంద్రయ్య పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్‌రెడ్డి



సూర్యాపేట : సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కొప్పుల వేణారెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి

సూర్యాపేట : పేద ప్రజల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పలు రేషన్ దుకాణాలలో సన్నబియ్యం పంపిణీని వారు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల హృదయాల్లో నిలిచిపోయే సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో కోతి గోపాల్‌రెడ్డి, మద్దేబోయిన శ్రీనివాస్, అంజిరెడ్డి, వేములకొండ పద్మ, ఎలిమినేటి అభినయ్, తన్వీర్, నిఖిల్‌నాయుడు, మహేష్‌గౌడ్, గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని కుప్పిరెడ్డిగూడెం, కెటి అన్నారం గ్రామాల్లో 10వ వార్డు ఇన్‌చార్జ్ చింత వెంకన్న ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, తానం శ్రీనివాస్‌రెడ్డి, చింతమల్ల రమేష్, దండ సైదిరెడ్డి, వెంకట్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

చివ్వెంల : పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించి వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్ననాయక్, వేములపల్లి వాసుదేవరావు, సోమిరెడ్డి, వెన్న మధుకర్‌రెడ్డి, జాఫర్, నాగునాయక్, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లి : సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో రూ.60లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.1500కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్లు బి.సైదులు, పి.జలేందర్, బి.మహరాజు, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, డీఈ బాబూరావు, ఎంపీడీఓ గోపి, కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఆర్ఐ జలేందర్‌రావు, మాదగాని విక్రం, నిమ్మల కుమార్, సైదుల కిరణ్, ప్రవీణ్, యాగయ్య, పాపయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

తిరుమలగిరి : ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని తొండ గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఈ దేశంలో రాష్ట్రంలో పేద ప్రజలకు దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుంచి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కన్వీనర్ దరావత్ జుమ్మిలాల్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, తొండ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంల నాగరాజు, నాయిని కృష్ణ, కృష్ణనాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ప్రేమ్‌ప్రసాద్, దూపటి మల్లయ్య, రామోజీనాయక్, భాస్కర్‌నాయక్, యువజన నాయకులు బొండ్ల వంశీ, కన్వీనర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగదేవమ్మ ఉత్సవాలు ప్రారంభం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం శివారులోని మూసీనది ఏటి ఒడ్డున ఉన్న గంగదేవమ్మ ఆలయంలో రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తొలి రోజు ఉత్సవాల్లో జలబిందెల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదే విధంగా పూర్ణాహుతి, శాంతి కల్యాణం తదితర కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్లు జలేందర్, సైదులు, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, మాదగాని విక్రం, దల్వాయి శ్రీధర్, మహరాజు, గుడిపల్లి సోమిరెడ్డి, నిర్వాహకులు మామిడి సత్యనారాయణ, చైర్మన్ మామిడి విజయ్, సత్తయ్య, వెంకటయ్య, భద్రయ్య, సురేష్, అంజయ్య, సంఘం నాయకులు పాల్గొన్నారు.



జాజిరెడ్డిగూడెంలో జలబిందెలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

పాపన్నగౌడ్ పోరాట చరిత్ర మరువలేనిది



తాళ్లగడ్డ (సూర్యాపేట) : సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించారని, ఆయన పోరాట చరిత్ర మరువలేనిదని తెలంగాణ జైగౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామిగౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషనాయక్, పట్టణ అధ్యక్షుడు జలగం సత్యంగౌడ్, వెన్న శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి అంజయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య, మల్లయ్యగౌడ్, ఆకుల మారయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు తునికి సాయిలుగౌడ్, జిల్లా నాయకులు పులుసు వెంకటనారాయణగౌడ్, గుండగాని అంజయ్యగౌడ్, గడ్డం ఉప్పలయ్య గౌడ్, సైదులుగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

పాపన్నగౌడ్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నాయకులు పెద్దబోయిన అజయ్, దాసరి శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.

బహుజన రాజ్య స్థాపకుడు పాపన్నగౌడ్

ఆత్మకూర్ (ఎస్) : బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయి పాపన్నగౌడ్ అని సొసైటీ అధ్యక్షుడు బత్తుల వెంకన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పాతర్లపహాడ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌండిన్య యూత్ అధ్యక్షుడు కట్ట అజయ్, కట్ట గోవర్ధన్, బీమగాని వెంకటయ్య, కట్ట సత్తయ్య, భిక్షపతి, పవన్, నరేష్, గణేష్, తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి : పట్టణంలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గిలకత్తుల రమేష్‌గౌడ్, కడెం లింగయ్య, కందుకూరి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ రామచంద్రన్‌గౌడ్, డాక్టర్ గిరిగౌడ్, డాక్టర్ సాయిగౌడ్, మల్లయ్య, హనుమంత్ ఉన్నారు.

వెలిశాలలో..

మండలంలోని వెలిశాల ఎక్స్‌రోడ్‌లో సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సతీష్‌గౌడ్, రాములు, రమేష్, వెంకన్న, శంకర్, సత్తయ్య, కృష్ణ పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని పస్తాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిత్తలూరు రమేష్ గౌడ్, గిలకత్తుల రమేష్ గౌడ్, పులుసు వెంకన్న గౌడ్, నాతి ఆంజనేయులు, వడ్లకొండ వెంకన్న, పల్స సైదులు, పులుసు మల్లయ్య గౌడ్, జక్కి యాకస్వామి, సత్యనారాయణ, సన్ని పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..



తుంగతుర్తిలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి



నాగారం : వర్ధమానుకోటలో మాట్లాడుతున్న డీఎస్పీ నర్సింహాచారి

నాగారం : శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూర్యాపేట ఏఆర్ డీఎస్పీ నర్సింహాచారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వర్ధమానుకోటలో పోలీసు ప్రజాభరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల, యువత గంజాయి, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఎం.ఐలయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మమేకమై ఉండేందుకే ప్రజా భరోసా

సూర్యాపేటటౌన్ : పోలీసులతో ప్రజలు మమేకమై ఉండేందుకే పోలీస్ ప్రజాభరోసా నిర్వహిస్తున్నామని పట్టణ సీఐ పి.వీరరాఘవులు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని 23వ వార్డు రాజీవ్‌నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ ప్రజాభరోసా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

మద్దిరాల : పోలీసులతో ప్రజలు మమేకమై ఉండడం కోసమే పోలీస్ ప్రజాభరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ మట్టయ్య, ఎస్ఐ వీరన్న అన్నారు. బుధవారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఎస్ఐ వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గోరెంట్ల గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు ప్రభాకర్ వినూత్న రూపంలో మాదకద్రవ్యాలను వాడితే జీవితం మసి అయితుందని వాటికి దూరంగా ఉంటే జీవితం ఖుషిగా ఉంటుందని మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నాగయ్య, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



మద్దిరాల : మాట్లాడుతున్న డీఎస్పీ మట్టయ్య

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి



మాట్లాడుతున్న చల్లా శ్రీలతారెడ్డి

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి కోరారు. బుధవారం అర్వపల్లిలోని రేషన్‌దుకాణంలో సన్నబియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సన్నబియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం 30శాతం నిధులు రాష్ట్రానికి అందజేస్తుందన్నారు. పీఎం కిసాన్ ద్వారా ఎకరాకు రూ.2వేలు రైతులకు సాయమందిస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పథకానికి సంబంధించి రేషన్ దుకాణాలలో సీఎంతో పాటు పీఎం ఫొటోను ఏర్పాటు చేయాలని డీలర్లకు సూచించారు. ఆమె వెంట జిల్లా నాయకులు కూర శంకర్, మారపాక రాములు, బైరబోయిన నాగయ్య, నల్లగుంట్ల నరేష్, జిన్న అశ్విన్, కీర్తి వెంకటేశ్వర్లు, వేముల సత్తయ్య, బొడ్డు వీరేందర్, వాకిటి కృష్ణమూర్తి, సూరయ్య తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు మిర్యాల సంత వేలం

నూతనకల్ : మండలంలోని మిర్యాల గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే వారాంతపు సంతకు గురువారం వేలం పాట నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సునిత తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వేలం పాటలో పాల్గొనే వారు గ్రామపంచాయతీకి ఎలాంటి బాకీదారులై ఉండకూడదని, వారు తహసీల్దార్‌తో ధ్రువీకరించిన రూ.5లక్షల విలువ గల ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు డిపాజిట్‌లు స్వీకరించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.2లక్షలు డిపాజిట్ చెల్లించాలని సూచించారు. సమావేశంలో కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

72శాతం ఇంటి పన్నుల వసూళ్లు

సూర్యాపేట అర్బన్ : మున్సిపాలిటీలో మార్చి 31నాటికి 72శాతం బకాయిలతో సహా రూ.12కోట్ల 45లక్షల ఇంటి పన్నులు వసూలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 30వరకు ఐదు శాతం రిబేట్‌తో 2025–26ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. అదే విధంగా ఈ నెల 30వరకు ఎల్ఆర్ఎస్‌కు 25శాతం రిబేట్‌తో గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ అవకాశాన్ని పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మండల కోఆర్డినేటర్‌గా వీరస్వామి

అర్వపల్లి : రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా ఏఐసీసీ నిర్వహిస్తున్న జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ మండల కోఆర్డినేటర్‌గా మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ నియామకపత్రంతో పాటు, కార్యక్రమ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఇందుర్తి వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆలయ భూముల కౌలు వేలం

నూతనకల్ : మండలంలోని మిర్యాల గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూములకు దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రాంచందర్‌రావు అధ్యక్షతన బుధవారం దేవాదాయ శాఖ అధికారులు కౌలు వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ కుశలయ్య మాట్లాడారు. దేవాలయానికి చెందిన 100ఎకరాల 20గుంటల భూమికి కౌలు వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన దరిపెల్లి వెంకన్న రూ.5లక్షలకు వేలంలో కౌలు దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తుంగతుర్తి ఇన్‌చార్జ్ సీఐ రాఘవేందర్‌రెడ్డి, నూతనకల్, మద్దిరాల ఎస్ఐలు మహేంద్రనాథ్, వీరన్న, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి : పట్టణానికి చెందిన కటారి నరసింహ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం అతడి కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత కాకి వెంకట్‌రెడ్డి రూ.5016లు, క్లబ్ సభ్యులు పద్మారెడ్డి రూ.2వేలు, జలగం రామచంద్రన్‌గౌడ్ రూ.1000, కాసర్ల జహేంద్రసింహరెడ్డి రూ.2వేలు మొత్తం రూ.10,016లను ఆర్థికసాయంగా అందజేసి పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేష్, కార్యదర్శి గణేష్, కోశాధికారి రమేష్, రామచంద్రన్‌గౌడ్, పద్మారెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి

సూర్యాపేటటౌన్ : బాల్యదశ నుంచే విద్యార్థులకు దేశ సంస్కృతి సంప్రదాయాలు, నైతిక విలువలతో కూడిన విద్యనందించాలని త్రిశక్తి వనిత గ్రూపు నిర్వాహకుడు పసుపర్తి జ్యోతికృష్ణమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీసరస్వతి విద్యానిలయానికి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.16వేల విలువగల మూడు బీరువాలను విరాళంగా అందజేశారు. త్రిశక్తి వనిత గ్రూప్ చేపట్టిన విద్యావితరణ పట్ల యాజమాన్యం కమిటీ ఉపాధ్యక్షుడు, సామాజికవేత్త గుండా రమేష్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కక్కిరేణి శ్రీనివాస్, మొరిశెట్టి రామ్మూర్తి, నూనె యుగంధర్, పద్మ, సుజాత పాల్గొన్నారు.

బెట్టింగ్‌యాప్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు సైబర్ నేరాలు, బెట్టింగ్‌యాప్స్‌పై అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సైబర్ అవగాహన దివాస్ సందర్భంగా సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నంబర్ 1930, అలాగే పోలీస్ సహాయం కోసం డయల్ 100కు సమాచారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అర్వపల్లి : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సీహెచ్.బాలకృష్ణ అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరైనా సైబర్ నేరాలకు మోసపోతే హెల్ప్‌లైన్ 1930, డయల్ 100 నంబర్‌లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు జలేందర్, సైదులు, దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, దల్వాయి శ్రీధర్, రవీందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన పదోతరగతి పరీక్షలు

ఆత్మకూర్ (ఎస్) : మార్చి 21నుంచి ప్రారంభమైన పదోతరగతి వార్షిక పరీక్షలు బుధవారం ముగిశాయి. మండలంలోని మొత్తం 15 పాఠశాలల నుంచి 399మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మండలంలోని 3పరీక్షా కేంద్రాలలో 25మంది ఇన్విజిలేటర్లు, ముగ్గురు సీఎస్‌లు, ముగ్గురు డీఓలు విధులు నిర్వర్తించారు. ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు.